ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRA DESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ.		రూ 4-00
కంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు		3-00
కంపెనీ, బెందరు, కోర్టునోటీసులు		„ 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.		రు. 4-00
ప్యాసల్స్:	క్యాబినెట్	రు 30/-
	కంట్రాక్టు 120 ప్యాసల్స్ - 12 నెలలు	రు. 25/-

(సర్‌ఛార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 12 : సంచిక 47 * సికింద్రాబాద్ 18—11—1971 గురువారం * 6 పేజీలు : 16 పైసలు

ఢాకాలో కర్ఫ్యూ ప్రకటించి స్వాతంత్ర్య యోధులకోసం ఇంటింటా గాలింపు

భీతావహ పరిస్థితులదృష్ట్యా పునః దేశానికి వస్తున్న కాందిశీకుల సంఖ్య తిరిగి పెరిగే ప్రమాదం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (యు. ఎన్. ఐ.)

ఢాకాలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధుల విజయ పరంపరలను చూసి భీతావహులైన పాకిస్తాన్ సైనికాధికారులు నేటి ఉదయం నుండి కర్ఫ్యూ అమలుజరిపి, గెరిల్లాలకోసం ఇల్లిల్లూ గాలించడం ప్రారంభించారు.

సైనికాధికారులకు అనేకచోట్ల తీవ్ర పరిణామాలు ఎదురైనవి. ఐతే ఖాదీయ ఏజంటు కొందరినికాల్చివేసినట్లు పాకిస్తాన్ సైనికాధికారులు ప్రకటించారు.

ఉదయం 6-30 గంటలనుండే కర్ఫ్యూ అమలు జరిపినప్పటికి సాయంత్రం వరకు పాకిస్తాన్ రేడియో ఈవిషయం వెలడించలేదు. రాత్రి కర్ఫ్యూతొలగించినట్లు 8-30 గంటల ప్రసారంలో ప్రకటించింది.

నేడు ఇంటింటా గాలించి ఎంతమందిని అరెస్టు చేసినదీ సైనికాధికారులు వెల్లడించలేదు. నిన్నటివరకు 138 మంది "ఇండియన్ ఏజంట్లు"ను అరెస్టు చేసామని ఢాకా అధికారులు ప్రకటించారు.

గెరిలాలు విజయవంతంగా దాడులు సాగిస్తున్నట్లు ఢాకారేడియో పరోక్షంగా అంగీకరించింది.

నంమర్దంజలలో పాకిస్తాన్ సైనికులు ఎందరు పరిణమించినదీ ఢాకారేడియో వెల్లడించలేదు.

కర్ఫ్యూ అమలు జరిపి రోజులు ఉన్నప్పటికి వాటిని ఇళ్లముందు పాసవేయ వలసిందిగా సైనికాధికారులు ప్రజలను ఆదేశించారు.

పాక్ సైనికాధికారులు కర్ఫ్యూ అమలు జరిపి ప్రజలను భయభ్రాంతులను చేయడానికి పూనుకోవడంవల్ల భారత దేశంలో తిరిగి అధిక సంఖ్యలో కాందిశీకుల ప్రవాహం జరిలిపచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇరాక్ ఢాకా పథ్రతిరిగి ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానాల రాకపోకలు పారంభమైనట్టు ఢాకా రేడియో ప్రకటించింది. ఐతే విమానాలరాకపోకలు ఎప్పుడు ఆగిపోయి దీ ఈ రేడియో ప్రకటించలేదు.

బెంగాల్ సరిహద్దులలో పాక్ సేనల తరిమివేత

పాకిస్తాన్ సైనికుల ఇరవైనాలుగు పరగణాల జిల్లాసరిహద్దులలోని బోహో అనే గ్రామంలోకి అకస్మాత్తుగా ప్రవేశించగా భారత సరిహద్దు సైనికులు తరిమివేసినట్లు అధికార వార్తలవల్ల తెలుస్తున్నది. పాకిస్తాన్ సైనికులు భీకరంగా నష్టపోయారు. ఇతే నష్టాల వివరాలు తెలియలేదు.

ఈరోజు పశ్చిమ బంగాలలో సోమవారం నాడు పాక్ సైనికులు కాల్పులు జరిపినందువల్ల ముగురు కాందిశీకులతో సహా 11మంది పౌరులు మరణించారు.

పాతేశ్వరి ప్రాంతం ముక్తివాహిని స్వాధీనం

పాకిస్తాన్ సాయుధ దళాలతో దీర్ఘ పోరాటాన్ని జరిపిన తర్వాత రంగపూర్ జిలాలోని ఖైగమారికి సమీపంలోకల పాతేశ్వరి ప్రాంతాన్ని ముక్తివాహిని దళాలు విముక్తం చేశాయి.

కొన్నాళ్ళక్రితం ఈసంఘటన జరిగినట్లు బంగ్లాదేశ్ విముక్తి దళాల ప్రధాన కార్యాలయంనుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

ఒక బటాలియన్ సంఖ్యలో ఉన్నపాకిస్తాన్ సైనికులు ముక్తివాహిని దాడులకు తట్టుకొనలేక పలాయనం చిత్తగించుతున్నారని వారిని ఇప్పుడు స్వాతంత్ర్య యోధులు దక్షిణ దిశగా తరిమివేస్తున్నారని తెలుస్తున్నది. ఈ పోరాటంలో ఎంతమంది పాకిస్తాన్ సైనికులను హతమార్చినది ఇంకా వివరాలు అందలేదు.

గడచిన రెండు దినాలలో కొమిల్లా జిల్లాలోని సాలానాది ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్తాన్ సైనికులు నాలుగు మారులు ప్రయత్నించారని ఆ నాలుగుతడవలకూడా స్వాతంత్ర్య యోధులు వారి ప్రయత్నాలను నమ్మచేశారని తెలుస్తున్నది. ఈ పోరాటంలో శత్రు సైనికులు ఎందరు మరణించినది ఇంకా వివరాలు తెలియరాలేదు.

గతవారం మోటీఝీల్ సేవనలీ బ్యాంకు ముందు జరిగిన పేలుడు ప్రమాదంలో సైనికి కకటాలు బాలా దెబ్బతిన్నాయని తెలుస్తున్నది.

రంగపూర్ జిలాలోని అంధారీఝారీ బిపర్ ప్రాంతంలో ఈనెల 14నస్వాతంత్ర్య యోధులు మాటువేసుకొని దాడి చేయగా మూడు పాకిస్తాన్ సైనిక శకటాలు

(మిగతా 2వ పేజీలో)

జయప్రకాశ్ అస్వస్థత

పాట్నా, నవంబర్ 17 (పి టి ఐ)

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ముజఫర్‌పూర్‌లో అకస్మాత్తుగా అస్వస్థులైనారు. నేడు ఆయన ఆరోగ్యపరిస్థితి మెరుగుగా ఉన్నట్టు ఆయన పరీక్షించిన డాక్టరు ప్రకటించారు.

శ్రీజయప్రకాశ్‌నారాయణ్‌కు స్వల్పంగా గుండెపోటు వచ్చిందని డాక్టరు అభిప్రాయపడుతున్నారు.

బీహార్ గవర్నర్, ముఖ్యమంత్రి భోలా పాశ్వాన్ శాస్త్రి విమానంలో ముజఫర్‌పూర్ వెళ్లి శ్రీ జయప్రకాశ్‌ను చూచివచ్చారు.

మరో రెండు మూడు రోజుల వరకు శ్రీ జయప్రకాశ్‌ను అక్కడినుండి పాట్నాకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయరాదని డాక్టర్లు సూచించినట్టు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి తెలియజేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ స్వంత డాక్టరు ఆయనను పరీక్షించి, ఒత్తిడి, ఒత్తిడితనంవల్ల శ్రీ జయప్రకాశ్ అస్వస్థులైనట్లు భావించారని, శ్రీ జయప్రకాశ్ సన్నిహితులలో ఒకరైన శ్రీ నందితానందు చెప్పారు.

శ్రీ నారాయణ తర్వాత దివిజన కమిషనర్ శ్రీ ఎ. కె. శ్రీవాస్తవ ముజఫర్‌పూర్‌లోని తనబంగళాలో గడ్డరాత్రి ఇచ్చిన విందుకు హాజరయ్యారని రవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖర సింగ్ పి టి ఐ. విలేకరితో చెప్పారు. ఆయన అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారని అతర్వాత తీరుకున్నారని ఆయన చెప్పారు. అయితే నేటి తెలివారుఝాము నుండి శ్రీ నారాయణ అపస్మారక స్థితిలోనే ఉన్నారని ఆయన చెప్పారు.

థాయిలాండ్‌లో అన్ని అధికారాలు పదవీ కైవసం

సేనాధిపతుల మద్దతులో మంత్రివర్గం, పార్లమెంటురద్దు; సైనిక శాసనం అమలు

బాంగ్‌కాక్ నవంబర్ 17 (రాయిటర్) థాయ్‌లాండ్ ప్రధాని థీలు మార్షల్ ధానం కిట్టికాచోర్న్ నేటి రాత్రి పార్లమెంటును, మంత్రివర్గాన్ని రద్దుచేసినట్లు ప్రభుత్వ అధికారులలోని థాయ్ రేడియో ప్రకటించింది.

1969లో పార్లమెంటు ఎన్నికకు అవకాశం కల్పించిన రాజ్యాంగ సవరణనికూడా ప్రధాని థీలు మార్షల్ కిట్టికాచోర్న్ నాయకత్వంలోని సైనిక విప్లవపార్టీ రద్దు చేసింది.

థాయిలాండులో అధికారంలో ఉన్న సైనిక విప్లవపార్టీ ఈ ప్రకటనకు ఒక గంట ముందుగా ఒక ప్రకటనచేస్తూ థాయ్‌లాండ్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటిస్తున్నామనీ, ప్రభుత్వాధికారుల సన్నిహితీ పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్నామనీ తెలియచేసింది.

విన్నిధసేనివలే అధ్యక్షతలోని సైనికాధికారులు థాయ్‌లాండ్ రాజరిక సంప్రదాయంగానే కొనసాగుతుందని తర్వాత వెలువడింది. మరో ప్రకటన తెలియజేసింది.

పదాతిదళం, నౌకాదళం, విమానదళాల అధికారులు సమ అధికారాలతోనే కొనసాగుతారని థీలు మార్షల్ కిట్టికాచోర్న్ ఈ మూడు సైనిక విభాగాలకు సర్వసైన్యాధ్యక్షుడుగా వ్యవహరించడమే కాక పౌర పరిపాలన అధికారాన్ని కూడా అతనే కొనసాగిస్తారని ఆ రేడియో ప్రకటించింది.

థాయ్‌సైనికదళాలు పోలీసులు ఈరాత్రి దేశ మంతటా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వాధికారుల సన్నిహితమైన సైనిక విప్లవ పార్టీ హస్తగతం చేసుకొనటానికి కారణం దేశంలోని వ్యవస్థ సన్నిహితీ సరిచేయడానికేనని ఈ రేడియో ప్రకటించింది.

ప్రభుత్వ ఉన్నతాధికారులు మంత్రివర్గ సభ్యులు పనితీరు వారి వారి స్థానాలలోనే కొనసాగుతాయనీ, కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉండాలనీ అధికారపార్టీ ఆదేశించినట్లు ఆ రేడియో ప్రకటన తెలియజేసింది.

అత్యవసర పరిస్థితి ప్రకటించినకాలంలో పత్రికలపై ఎటి నిషేధాలూ ఉండబోవనీ అయితే విప్లవవ్యవస్థల ప్రచారాన్ని మాత్రం అణచివేయడం తప్పనిసరి అవుతుందని ఆ ప్రకటన తెలియజేసింది. అయితే విప్లవ వ్యవస్థల ప్రచారానే ఏవయాన్ని గూర్చి వివరంగా మాత్రం ఆ ప్రకటన తెలియజేయలేదు.

థాయ్‌లాండ్ రాజుపట్ల అధికారపార్టీ విధేయతతోనే వ్యవహరిస్తుందనికూడా ఆ ప్రకటన తెలియజేసింది.

ఈ ప్రకటనల పర్యవసానంగా థీలు మార్షల్ ధానంకిట్టికాచోర్న్ దేశంలోని

(మిగతా 2వ పేజీలో)

హెడ్మాస్టర్ సజీవదహనం

దురాపూర్ నవంబర్ 17 (పి.టి.ఐ)

స్థానిక హైస్కూలు హెడ్‌మాస్టర్‌ను అతివాద విద్యార్థులు నిన్న సజీవంగా దహనం చేశారు.

ఈసంఘటనకు సంబంధించి ఎనుగురు విద్యార్థులను అరెస్టు చేశారు.

విద్యార్థుల సమూహం స్కూలులో ప్రవేశించి అడ్డుగుడికి నిప్పంటించారు. అతర్వాత వి అంతస్తులో తరగతి గదిలోపాఠంచెబుతున్న హెడ్‌మాస్టర్‌పై పెట్రోలుపోసి నిప్పంటించారు తరగతిలోని ఇతర విద్యార్థులు భయపడి పారిపోయారు ఒక అమ్మాయికూడా ఒక్కటి ఒళ్ళంతా బాగా కాలిపోయిన హెడ్‌మాస్టర్‌ను తర్వాత ఆస్పత్రిలో చేర్చించారు అక్కడి అయన మరణించాడు

విధ్వంసక చర్యలపై లోక్‌సభలో పలుపురి ఆందోళన

న్యూఢిల్లీ నవంబర్ 17 (పి టి ఐ)

పాకిస్తాన్ ఏజంట్లు విధ్వంసకరచర్యలను అరికట్టేందుకు పటిష్టంగా తగుచర్యలుగైకొన్నదని రక్షణ శాఖ్యమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ దేవేంద్ర సింగ్ గార్బా పశ్చియలు పశ్చిమ బెట్టిసాహదాన్ తీర్మానానికి సమాధానంగా శ్రీ శుక్లా ఇలా చెప్పారు.

పాకిస్తాన్ విధ్వంసక కారులకు శిక్ష ఇవ్వడానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసినదని వారికార్యకలాపాలను ప్రభుత్వం కనిపెడుతూనే ఉన్నదని శ్రీశుక్లా చెప్పారు.

పంజాబ్‌లోని సైనికులకు సందుగుండు సామాగ్రిని తీసుకువెడుతున్న కొయిన్‌లో ఇటీవల పేలుడు సంభవించడం తూర్పు రంగంలో రెళ్ళను పడగొట్టడానికి జరుగుతున్న యత్నాలలపట్ల సభ్యులు ఆ బోర్డు పరిశీలించారు.

అడ్‌హాక్ పి. సి. సి. జాబితా రెండు రోజుల్లో సిద్ధం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ జాబితా ఒకటి రెండు రోజులలో సిద్ధం కానున్నదని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు మాజీ తెలంగాణా ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి నేడు విడివిడిగా ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

ఉభయులూ అడ్‌హాక్ కమిటీని గురించి ప్రధానితో మాట్లాడినట్టు తెలుస్తున్నది. ఇద్దరూ రేపు కాంగ్రెస్ అధ్యక్షుడిని కూడా కలుసుకుంటారు.

రేపు నమలోదనల కోసం శ్రీ నరసింహారావు తమ హైదరాబాద్ ప్రయాణాన్ని ఒక రోజు వాయిదా వేసుకున్నారు.

వేరు మార్పుకోవాలని ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘ లేఖ

"ఆవు - దూడ" గుర్తునే కొనసాగించాలని అధికారపక్ష నిర్ణయం

న్యూఢిల్లీ నవంబర్ 17(పి టి ఐ,యు.ఎన్.ఐ)

రాబోయే ఎన్నికలలో ప్రత్యేకమైన ఎన్నికల చిహ్నాన్ని కేటాయించేందుకు అనువుగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీ పేరును మార్చివేసుకొనవలసి యున్నదని ఎన్నికల కమిషన్ నేడు తెలియజేసింది.

ఎన్నికల కమిషన్ కార్యాలయం అధికారుల ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఒక లేఖ వంపుతూ పార్టీ పేరు మారిచేతప్పు ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ప్రత్యేకంగా ఎన్నికలచిహ్నాన్ని కేటాయించే అవకాశం రిటర్నింగ్ ఆఫీసరుకు ఉండదని తెలియజేశారు.

ఆవు-దూడ గుర్తు

అధికార కాంగ్రెస్ తమకు గత పార్లమెంటు ఎన్నికలలో మనవి ఇయాన్ని సాధించిపెట్టిన "ఆవు-దూడ" గుర్తునే ఎన్నికల గుర్తుగా ఇకమీదటకూడా కొనసాగేటు ఎంపిక చేసుకుంది.

"కాడి-జోడెద్దుల" గుర్తు ఇకపై అధికార కాంగ్రెస్‌కాని, మరే పార్టీకాని తమ ఎన్నికల చిహ్నంగా ఉపయోగించుకొనే అవకాశం లేదు.

"కాడి జోడెద్దుల" గుర్తును అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష కాంగ్రెసులలో ఏ పార్టీ చిహ్నంగా కేటాయించాలనే విషయంపై ఈ వారం ఆరంభంలోనే న్యాయస్థానం తీర్పు ఇస్తూ ఆ గుర్తును అధికార కాంగ్రెస్‌కే కేటాయించింది. కాని అధికార కాంగ్రెస్ "కాడి-జోడెద్దులు" గుర్తుకు బదులుగా "ఆవు దూడ" గుర్తునే తమ ఎన్నికల చిహ్నంగా వాడాలని ఎంపిక చేసుకుంది. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థనపై ఎన్నికల కమిషన్ కూడా నేడు "ఆవు దూడ"గుర్తును అధికార కాంగ్రెస్‌కే కేటాయిస్తూ ప్రకటన వెలువరించింది.

కాంగ్రెస్ కార్యాలయం కేసు ఈనెల 22వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి టి ఐ)

జంతర్‌మంతర్‌వద్దగల కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం విషయంలో ఉత్పన్నమైన కేసు విచారణను న్యూఢిల్లీ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ఎన్. కిట్టింగ్ ఈనెల 22వ తేదీకి వాయిదావేశారు.

ఉభయపక్షాలు తమ వాదనలకు సంబంధించిన పత్రాలను కోర్టువారికి సమర్పించేందుకు అవకాశం కల్పించేనిమిత్తం మేజిస్ట్రేటు కేసును వాయిదావేశారు.

పశ్చిమ బెంగాల్‌పై లోక్‌సభలో మార్క్సిస్టు తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 17 (యు.ఎన్.ఐ)

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిపోయినదని ఆరోపిస్తూ మార్క్సిస్టులు ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని లోక్‌సభ నేడు త్రోసివేసింది.

ఈ సందర్భంగా జరిగిన చర్చలో మార్క్సిస్టులు తప్ప మిగిలిన ఇతర పార్టీలన్నీ పశ్చిమ బెంగాల్‌లోని శాంతి భద్రతల పరిస్థితి మెరుగు పడినదని అభిప్రాయం ప్రకటించారు.

అండమాన్ దీవులలో నౌకా స్థావరం ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి టి ఐ)

అండమాన్ నికోబార్ దీవులలోని నాన్కోవరివద్ద నౌకాస్థావరం ఏర్పాటు చేయాలనే అండమాన్ సంఘం సిఫార్సులను సూత్రప్రాయంగా ప్రభుత్వ ఆమోదించినది.

ఈదీవులు సంతరిలకమైనవో ప్రభుత్వం గుర్తించినదని లోక్‌సభకు నేడు సమర్పించిన సంఘం నివేదికలో పేర్కొన్నారు.

అధికారపక్ష నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి టి ఐ)

అధికారపక్ష నిర్ణయం ప్రకారం ఆరంభంలోనే ఇప్పటికోరు తీర్పు ఇస్తూ ఆ గుర్తును అధికార కాంగ్రెస్‌కే కేటాయించింది. కాని అధికార కాంగ్రెస్ "కాడి-జోడెద్దులు" గుర్తుకు బదులుగా "ఆవు దూడ" గుర్తునే తమ ఎన్నికల చిహ్నంగా వాడాలని ఎంపిక చేసుకుంది. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థనపై ఎన్నికల కమిషన్ కూడా నేడు "ఆవు దూడ"గుర్తును అధికార కాంగ్రెస్‌కే కేటాయిస్తూ ప్రకటన వెలువరించింది.

బోధనా భాష మార్పును కోరేవారికి 40 శాతం కనీస మార్కుల నియమం

ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సమావేశ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబరు 17

డిగ్రీస్థాయిలో ఇంగ్లీషుమీడియంలో చేరదలచుకున్న విద్యార్థులకు ఇంగ్లీషులో 40 శాతం మార్కులు లభించడం అవశ్యకమని ఇదివరలో గత జూన్‌నెలలో రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సెలర్ల సమావేశంలో చేసినతీర్మానంపై నేడిక్కడి ఉస్మానియా అకడెమిక్ కౌన్సిల్ సమావేశంలో సవరణజరిగింది.

ఇంటర్మీడియట్ ఇంగ్లీషు మీడియంలో చదివి పాసయినవారుకూడా పై నియమం వర్తించదనీ అయితే ఇంగ్లీషు మీడియంలో పద్యార్జన చేయవచ్చునని అయితే ఇంగ్లీషు మీడియంలో చదివినవారు తెలుగు మీడియంలోనికి మారాలనుకున్నా తెలుగు మీడియంలో చదివినవారు ఇంగ్లీషు మీడియంలోనికి మారాలనుకున్నా మారవలచుకున్న మీడియం భాషలో 40 శాతం మార్కులు సంపాదించుకొని ఉండాలనీ గత అక్టోబరులో ఉస్మానియానిండికేట్ చేసినసవరణను అకడెమిక్ కౌన్సిల్ నేడు ఆమోదించింది.

ఎమ్.జె. కోర్సు

అర్థశాస్త్రంలో మాస్టర్‌డిగ్రీ కోర్సు ప్రారంభించటానికి ఉస్మానియా అర్థశాస్త్ర నిర్వాహకవర్గం ప్రతిపాదించిన పథకాన్ని అకడెమిక్ కౌన్సిల్ పాక్షికంగా నేడు ఆమోదించింది.

అర్థశాస్త్రంలో డిగ్రీకోర్సునుకూడా దేశంలో ప్రప్రథమంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 1962లో పారంభించింది.

ఆకస్మికంగా కళాశాల మూయటం పట్ల విద్యార్థుల ఆగ్రహం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబరు 17

ఉస్మానియా అర్ట్స్ కాలేజిని ఆకస్మికంగా రెండురోజులు మూసివేయాలని అధికారులు నిర్ణయించటంపట్ల ఆగ్రహం చెందిన విద్యార్థినంఘం నాయకులు నేడు జరిగిన అకడెమిక్ కౌన్సిల్ సమావేశానికి 40 నిమిషాలసేపు అంతరాయం కలిగించారు.

కళాశాల ఆవరణలో పోలీసులను ప్రవేశింపజేయటం విద్యార్థినంఘం నాయకులను మరింత ఆగ్రహాన్ని కలిగించింది పోలీసులకు వెంటనే కళాశాలఆవరణంనుండి వెళ్లి వేయాలని వారుపట్టుపట్టారు.

ఈపరిస్థితిని గమనించి కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ డాక్టర్ బి హెచ్ కృష్ణమూర్తి పోలీసులను ఆవరణంనుండి పంపివేశారు.

విద్యార్థి సంఘంతో సంప్రదించకుండా కళాశాలను మూయరాదనికూడా విద్యార్థి నాయకులు నొక్కి చెప్పారు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. హెచ్. కృష్ణమూర్తి వారికి నచ్చజెప్పి పంపివేశారు

కళాశాల ఉపాధ్యాయుడు ఒక పత్రికలో రాసిన వ్యాసంపై అభ్యంతరం చెబుతూ మరోదళం విద్యార్థులు అకడెమిక్ కౌన్సిల్ మీటింగ్ జరుగుతున్న ప్రదేశానికి వచ్చి ప్రిన్సిపాల్‌కు 10 అంశాలుగల ఒక మెమొరాండం సమర్పించారు.

మిగతా వివరాలతోబాటు పదిమంది విద్యార్థి ప్రతినిధులను అకడెమిక్ కౌన్సిల్‌లో స్థానం కల్పించాలని వారామెమొరాండంలో కోరారు.

రేపు రాష్ట్రమంత్రిమండలి సమావేశం

హైదరాబాద్ నవంబర్ 17 (యు ఎన్ ఐ)

ముఖ్యమంత్రి పి వి. నరసింహారావు ఢిల్లీలో తమ మకాంను పొడిగించినందున రేపు జరుగవలసిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశాన్ని మరునటి దినానికి వాయిదా వేశారు.

శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి ఢిల్లీనుండి తిరిగి వస్తారు.

రాష్ట్ర మంత్రివర్గం 19వతేదీ ఉదయం పదకొండు గంటలకు సమావేశమవుతుంది. బంగ్లాదేశ్ కాందిశీకులపై జరిగే వ్యయభారాన్ని చట్టబద్ధంచేయటానికై అదనపు వన్నులను నవంబర్ 23 నుండి పారంభమయ్యే రాష్ట్ర విధానసభ కార్యక్రమాన్ని మంత్రివర్గం పరిశీలించుతుంది.

ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా తిరిగి బుల్లయ్య నియామకం

హైదరాబాద్ నవంబర్ 17

ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ఎల్ బుల్లయ్యను మరోమూడు సంవత్సరాలపాటు నియమించారు

డార్జిలింగ్‌లో 300 ఇళ్లు దగ్ధం

డార్జిలింగ్, నవంబర్ 17 (యు ఎన్ ఐ)

డార్జిలింగ్‌లోనిబహుళ అంతస్తుతో నేడు మోరమైన అగ్నిప్రమాదం సంభవించి 300 ఇళ్లు కాలిపోయాయి. కోట్లాది రూపాయల ఆస్తి నష్టమైనది.

ఇళ్లు తగులు బడడం ప్రారంభమైన నాలుగు గంటలవరకు అగ్నిమాపకదళాలు రానందుకు ఆ గహావేశాలు కలిగిన జనం మునిసిపల్ అధికారి ఇంటికి అనేదినికు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు పోలీసులు లాఠీచార్జి చేయవలసి వచ్చింది.

నంబియార్ హైకోర్టులో కూడా అభియోగం • దాఖలు

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ మాజీ పోలీస్‌ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌పైన ఇతరులపైన హైదరాబాద్, లాంబాయి కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు.

దేశీయ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ కె.సి పంత్ లోక్‌సభలో శ్రీ బి ఎన్. రెడ్డికి వాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో యీ వివరం తెలియచేశారు.

సి.బి.ఐ దర్యాప్తులో వెల్లడైన అంశాలు దృష్ట్యా, న్యాయశాఖ సలహాపై శ్రీ నంబియార్‌ను మరికొందరు రాష్ట్రప్రభుత్వోద్యోగులు, ప్రైవేటు వ్యక్తులలోసహా పాసిక్యూట్ చేయాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు

పన్నుల చట్టాలను సవరించే బిల్లు కమిటీకి సమర్పణ

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి టి.ఐ)

పన్నుల చట్టాల సవరణబిల్లును లోక్‌సభ నేడు 30 మంది సభ్యులతోకూడిన సెలక్ట్ కమిటికి నివేదించింది

ఆంధ్రభూమి
36 నరోజినీదేవిరోడ్ సికింద్రాబాద్

పాఠకులకు విజ్ఞప్తి

క్రిందటి కొద్ది సంవత్సరములలో వస్తువుల ధరలు (కొన్నింటికి 500 శాతం దాకా) వివరీతంగా పెరిగాయి వార్షికతికి ఖర్చులు వాటితోపాటు పెరిగాయి అప్పుడప్పుడు మేము కొద్దికొద్దిగా ధర పెంచినా మీకు సంతృప్తిగా సేవ చెయలేకపోతున్నాం

ది 15 నవంబరు 1971 నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక కాపీకి 2 పైసలు ఎక్సైజు సుంకం విధించింది.

ఇందువల్ల ది 15-11-71 నుండి ఆంధ్రభూమి దినపత్రిక రేట్లు ఈ క్రింది విధంగా మార్పు చేయవలసి వచ్చింది

	రూ	పై
ఆంధ్రభూమి దినపత్రిక (ఒక కాపీ):	0.	16
ఆంధ్రభూమి ఆదివారం సంచిక:	0.	20

	లోకల్ (ఏజెంట్ల ద్వారా) రు	పై	పోస్టు ద్వారా రు.	పై.
నెల చందా	5.	00	5.	65
మూడు నెలలకు	14.	88	16.	90
అర్ధ సంవత్సరమునకు	29.	76	33.	75
సంవత్సరమునకు	59.	52	67.	00

మా పాఠకులు పత్రికాభిమానులు పై మార్పును గమనించి తమ చందా పైకమును పై విధంగా చెల్లించి ఎప్పటివలె తమ సహకారాన్ని అందజేయగలరని కోరుచున్నాము

మా న్యూస్ ఏజెంట్లు కూడా పై విజ్ఞప్తిని గమనించగలరు

గమనిక: ప్రస్తుత చందాదార్లు పైకమును తేది 15-11-71 నుంచి క్రొత్త చందారేట్ల కనుగుణంగా చందా గడువును సవరించగలము

ఎక్సయిజు డ్యూటి 2 పైసల మీద న్యూస్ ఏజంట్లకు కమీషన్ ఇవ్వబడదు.

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

కేంద్రసంస్థ డి.ఎ. హెచ్చింపుపై వేతనాల సంఘం సలహాను కోరినట్టు ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 17 (పి.టి.ఐ.)

వినియోగధరలసూచి నగటు 228 పాయింట్లు దాటినందున కేంద్రప్రభుత్వ ఉద్యోగులకరువుభత్యాన్ని పెంచే విషయమై మూడవవేతనాల కమిషన్ సలహాను కోరినట్టు నేడు పార్లమెంట్ ఉభయసభలలోనూ ప్రకటించారు.

లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ చవాన్ శ్రీ ఎస్.ఎమ్.బెనర్జీప్రశ్నకుసమాధానమిస్తూ ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించి 1971 సెప్టెంబర్‌లో ధరలసూచి 228 పాయింట్లు పెరిగినందున మూడవ వేతనాల సంఘం అభిప్రాయాన్ని కోరినదని వివరించారు

రాజ్యసభలో సహాయ ఆర్థికమంత్రి శ్రీ గజేంద్రగడ్కర్ ప్రశ్నకుసమాధానమిస్తూ ధరలనువెడుగుదలతోపాటు డి ఎ కూడా పెరగడానికి ప్రభుత్వం పూచీ ఇవ్వలేదనీ అందువల్ల వేతనాల సంఘం సలహాను కోరామని తెలియజేశారు

శ్రీ ఎస్. జి గోరే నూనెపై ధరల పరిస్థితిని గురించి ఒక రోజంతా చర్చించడానికి రాజ్యసభ అంగీకరించింది.

పంచాంగం

గురువారం, నవంబర్ 18

శ్రీ నీలకంఠ దాండ్రిమాన విరోధికృత్ నామ సంవత్సర కార్తీక అమావాస్య ఉత్తరం గం. 7-18 నిం॥ వరకు తదుపరి మార్గశిర శుక్లపాడ్యమి విశాఖ ఉదయం గం. 10-42 నిం॥ వరకు తర్వాత అనూరాధ. వర్జ్యం మధ్యాహ్నం గం 2-03 నిం॥ నుండి గం 4-48 నిం॥ వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకూ శుభముకాదు క్రీడారంగ సంబంధి విషయములకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ వ్యాపారములకు ధన వినియోగములు గృహనిర్మాణమందు మార్పులు శుభ ఫలితములనీ మధ్యాహ్న పాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలుచేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం : వెండి బంగారములు స్థానులు షేర్లు యథాతథముగా నుండును. నూనెలు నూనెగింజల ధర తగ్గును ప్రతి జనవరా ధర పెరుగును.

ఆంధ్రభూమి

గురువారం, 18 నవంబర్ 1971

రెండు భీకర సమస్యలు : పాలకుల వైఖరి

మన రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగుల వైద్య చికిత్సకూ, ఔషధాలకూ, ప్రభుత్వం క్రిందటిసంవత్సరం ఒకకోటి రూపాయిలు చెల్లించిందట:— సువార్తను డాక్టర్ రమేశ్ పాయ్‌గారు నాలుగురోజుల క్రితం వెల్లడించారు:- శ్రీపాయ్‌గారు రాష్ట్రప్రభుత్వ యంత్రాంగంలో వైద్య, ఆరోగ్య, కాఖలకు డైరెక్టర్.

దేశమంతటా నిత్యజీవనావసరవస్తువుల దారుణ "అభ్యుదెయ్యం" సంపన్నేతరుల వెన్నెముకలు విరిచేస్తున్నదని మొన్న లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు ఆందోళన వ్యక్తపర్చారు:- ప్రభుత్వ నిర్లిప్త వైఖరిని ఘాటుగా విమర్శించారు.-ప్రతిపక్ష నాయకుల ఆందోళనకు పాలకులు తమ ఆందోళన చేర్చారు.-ఔను నిజమే, ధరలు హద్దూ పద్దూ లేకండా ప్రవర్తిస్తున్నాయన్నారు:-ప్రతిపక్షాలకూ, ప్రభుత్వానికీ ఐక్యభావం కుదిరింది;- ధరల "అభ్యుదెయ్యానికి"సంబంధించి నంతవరకూ మనస్సులు కలిశాయి.

నిందుకుండవంటి శ్రీ చవాన్‌గారు వెయ్యినొక్కసారి మళ్లీ హామీ యిచ్చారు:- ఏమనీ?- చాలా కాలం గడిచిన తరవాత ఫలం జేపీ, త్వరలోనే వంటకు వచ్చేవీ, రెండు రకాల పథకాలనూ ప్రభుత్వం శాంపిల్‌గా వాడకంలోకితెచ్చింది గనుక, యింక ఫరవా లేదన్నారు;- కొన్ని మాసాలు [ఎన్ని?] ఓపిక పడితే ధరలకు "అభ్యుదెయ్యం" వదిలిపోతుందన్నారు:- అంతటితో కథ ముగిసింది:- ప్రతిపక్ష, అప్రతిహతపక్ష, నాయకులందరూ, ప్రజలపట్ల తమ బాధ్యతల సంపుటిలో ఒక అధ్యాయాన్ని ముగించారు:- బాబోయే మాసాల్లో ధరలు యింకా పెరిగితే, రాజకీయ నేతలు మళ్లీ ఆందోళన ప్రకటిస్తారు:- ప్రజలకు అదే మహాభాగ్యం.

మూడు వారాలపాటు ఆరు విదేశాలు సందర్శించి, వాటి పాలకులతో బాంగ్లాదేశ్ సమస్య పూర్వాపరాలు మూలవేళ్లనుండీ చర్చించి, వాళ్లకు సాధక బాధకాలు బోధించి, స్వదేశానికి తిరిగి వచ్చిన ప్రధాని శ్రీమతి గాంధీగారు:- "ఆరు రాజ్యాలవారూ సమస్యను అసాంతం అర్థంచేసుకున్నారు:- వారువిడివిడిగానూ బహుశాకొంత ఉమ్మడిగానూ, యథాశక్తి కృషిచేసి, యహ్యా నియంతను దారికి తీసుకురావడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.-ఏది ఏమైనా, పరిస్థితులూ, సమయమూ, మనకు బాగా అనుకూలంగా ఉన్నాయి"- అన్నారు.

అంచేత, కొంతకాలం నిరీక్షించినా మనకు నష్టంలేదన్నారు:- ఆగ్రరాజ్యాల కృషికి వ్యవధినిచ్చి చూడాలన్నారు:- శకునాలు బాగున్నాయని శ్రీమతి గాంధీ అభిప్రాయం:- మనదేశానికి కాందిశీకుల ప్రవాహం క్రమంగా శుష్కిస్తున్నది:-ప్రస్తుతం రోజుకు 5వేల మంది మాత్రమే వస్తున్నారు:- అవతల బాంగ్లాదేశ్‌లో ముక్తివాహిని గెరిల్లాలు ఇతోధిక విజయాలు సాధిస్తున్నారు:- అమెరికా వైదేశిక విధానంలో "వేప గింజంత"మార్పు వచ్చిందనిపిస్తున్నది.- శ్రీమతి గాంధీగారు ఇలాంటి ఉదాహరణలిచ్చారు.

కేంద్రమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ, కొత్త పన్నులు వేశాయి, వేస్తున్నాయి;- ప్రభుత్వాల ఖజానాలు ఖాళీ అవుతున్న కొలదీ, ఖర్చులు పెరుగుతున్నాయట:- కాబట్టి సుంకాలు హెచ్చించాలి;— ధరలు యింకా హెచ్చుతాయి:- కనుక, ద్రవ్యోల్బణం ఖాయం:— దాని పర్యవసానమేమిటి?— ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని పెంచితీరాలి.-జీవనావసర వస్తువుల ధరల సూచీ మొన్న సెప్టెంబరు అంతానికి "228 పాయింట్ 6"దాకా పెరిగింది.- అఖిల భారత స్థాయిలో ధరల సూచీలో పదిపాయింట్లు హెచ్చిన ప్రతిసారీ కరువు భత్యాన్ని పెంచాలని వేతనాల సంఘం నిర్ధారించింది;— సుమారు ఒక సంవత్సరం క్రితం సదరు "సూచీ" 218 పాయింట్లు ఉండేది - కరువు భత్యం, వేతనం, అలా హెచ్చిస్తూండడం మరి సాధ్యం కాదనీ, అధిక వేతనాలు చెల్లించడానికి బదులు అధిక ధరల కాళ్లూ చేతులూ గట్టిగా కట్టివడేస్తామనీ ఒక సంవత్సరంనుండి శ్రీచవాన్‌గారు లయ తాళబద్ధంగా హామీల సంగీతాన్ని నిర్విరామంగా ఆలాపిస్తున్నారు.

చవాన్‌గారే ఓడిపోతున్నారు:- ధరలు రాకెట్‌వలె రోదసిలోకి దూసుకు పోతున్నాయి;- ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని జీవన వ్యయ సూచీ ఉంత్రిప్రకారం రేపో మాపో, పెంచి తీరాలి:-ఉద్యోగులు అంత సులభంగా వదిలిపెట్టరు - అంతేగాక, 10 రాష్ట్రాల అసెంబ్లీలకు జెనరల్ ఎన్నికలు రాబోతున్నాయి.

కేంద్రానికి కుడి, ఎడమల అన్నీ సమస్యలే;- అయా రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్-ట్‌ల బెడద నెమ్మదించలేదు సరికదా, మరీ ప్రకోపిస్తున్నది;- ఇవాళ మన రాష్ట్రం ఓవర్ డ్రాఫ్టు 44 కోట్ల 59 లక్షల రూపాయిలు:- పైగా లోటు బడ్జెటు.- ఇంచుమించు సగం రాష్ట్రాలు దయనీయమైన ఆర్థిక దుస్థితి నెదుర్కొంటున్నాయి.

ఎటుచూసినా ధ్యేయరాహిత్యం:- అవినీతి;— క్రియాశూన్య ప్రగల్భాలు - ఒకవర్గం మరొక వర్గాన్ని విమర్శిస్తున్నది;- అదీ నేటి జాతీయక్రీడ.

ఒక ప్రతిపాదన;- దానికి పూర్వ పక్షం;-మొదట పేర్కొన్న అశంతో తోరణాన్ని క్రీగంటితో పరిశీలించుదాము;- రాష్ట్రంలోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, చికిత్స ఖర్చుల పేరుతో ఒక సంవత్సరంలో కోటి రూపాయిలు తీసుకున్నారని శ్రీ రమేష్ పాయి పేర్కొంటూ. ఉద్యోగులూ, డాక్టర్లూ, మందుల దుకాణాలవారూ కలిసికట్టుగా వ్యవహరించి, మోసం చేస్తున్నారని రుజువయిందన్నారు- అదీ సంగతి;— కేంద్ర ఉద్యోగులను మాత్రమే విమర్శించడం దేనికి?- అక్రమ ధనార్జన వ్యామోహం వర్తకులకు సహజం; కనీస నైతిక విలువలనూ, వృత్తి నియమావళినీ పాటించవలసిన డాక్టర్లుకూడా, మోసం చేస్తూంటే, సంఘానికి దిక్కెవరు?- యీ మోసాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం ధరించిందన్నారు శ్రీ పాయ్;- శభం.- విజయోస్తు;- కాని, రాజకీయ రంగంలో దట్టంగా అలముకున్న అవినీతి సంగతేమిటి?- మిల్లర్లూ దుకాణదారులూ కలిసి బియ్యం కరువు సృష్టించారు:— మిల్లర్లు అక్రమంగా రకరకాల మోసాలు చేసి, ధాన్యాన్నీ, ముక్కిపోయిన బియ్యాన్నీ, యితర రాష్ట్రాలకు తరలించి, లక్షలమీద ధనం సంపాదించారని రాష్ట్రంలో విషయజ్ఞులందరికీ తెలుసును:— రాజకీయ పెత్తందార్లకు "కానుకలు" సమర్పించారని తెలుసును;- యిలాంటి యథార్థాలు రుజువుకావు.

రాజకీయ నాయకులు లక్షలార్జిస్తే, ఉద్యోగులు వందలు,వేలూ, మాత్రమే ఆర్జిస్తున్నారు:- దారుణ ధరల "అభ్యుదెయ్యం"తో పోరాడి, బతకాలిదాదా:- ఇది అవినీతిని సమర్థించడం కాదు:- కాని, జీవనానికి హామీలేని పరిమితాదాయవర్గాలవారు రాజకీయ రంగంలోనికి చూస్తూచూస్తూ, త్యాగమూర్తులవలె బతకడం అసాధ్యం:- కోట్లకొలదీ రూపాయిల జాతీయ సంపదను మ్రింగివేస్తున్న తిమింగిలాలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి:- కాలక్రమేణా అన్నీ సర్దుకుంటాయని శ్రీ చవాన్‌గారి హామీలు ప్రజలలో అసంతృప్తిఎక్కువ చేస్తున్నాయి:- సమస్యల పరిష్కారాన్ని కాలానికివదిలేస్తే మంత్రులు దేనికి?- బాంగ్లా విషయంలో మరికొంత కాలం నిరీక్షించినా నష్టం లేదంటున్నారు శ్రీమతి గాంధీ:. నిజం:- కోట్ల రూపాయిల ఖర్చు మినహా నష్టంలేదు:- పశ్చిమ రాజ్యాలవారు యాహ్యాఖాన్‌ను దారికి తీసుకురాగలరని శ్రీమతి గాంధీగారు ఆశిస్తున్నారు:- ప్రస్తుతం సరిహద్దుల్లో మన భూభాగంలోకి అతడి సైన్యాలు భారీయెత్తునకాల్పులు జరుపుతున్నాయి:- షేక్ ముజీబుర్ రహమాన్ యింకా బ్రతికి ఉన్నాడోలేడోననే సమాచారంకూడా తెలియదని అంగీకరించిన పశ్చిమ రాజ్యాలవారి వలుకుబడి ఏపాటిదో రుజువయింది:- వాళ్ల మీద ఆశలు పెట్టుకున్నారు ప్రధాని.

కాందిశీకుల సమస్యా; అధికధరలూ, అవి రెండూ మన పాలకులకు త్వరలోనే అగ్నిపరీక్షలుగా పరిణమిస్తాయి.

నిగ్రహంతో వ్యవహరించాలని పాకిస్తాన్‌కు డెన్మార్క్ హితవు

తూర్పుబెంగాల్ ప్రజల అభిప్రాయం ఆధారంగా రాజకీయ పరిష్కారానికై సూచన

రాజకీయపరిష్కారానికై పాకిస్తాన్‌కుబ్రిటన్ సలహా

(లండన్, నవంబర్ 17

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారాని అన్వేషించవలసినదిగా పాకిస్తానీకు బ్రిటిష్ ప్రభుత్వం నొక్కివక్కాణించినదని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

తూర్పుబెంగాల్ సమస్యపై బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ భారత-పాకిస్తాన్ నాయకులతో సంబంధాలను కలిగి ఉన్నారని బంగ్లాదేశ్ సమస్యపై రాజకీయపరిష్కారాన్ని కనుక్కోనే బాధ్యత పాకిస్తాన్ ప్రభుత్వముపై ఉన్నదని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదని ఈ వర్గాలు స్పష్టం చేశాయి.

సదుర్గీన్ ఆగాఖాన్‌తో నిక్సన్ సంప్రతింపులు

వాషింగ్టన్:-

అమెరికా అధ్యక్షులు నిక్సన్, నవితి కాందిశీక వ్యవహారాలకమిషనర్ సదుద్దీన్ ఆగాఖాన్‌తో బంగ్లాదేశ్ కాందిశీకుల పరిస్థితి గురించి చర్చించారు. భారతదేశానికి వలసవచ్చిన 90 లక్షల బంగ్లాకాందిశీకుల బాధ్యతలను తగ్గించే విషయమైనారు చర్చలు జరిపారని వైట్‌హౌస్ ప్రతినిధి తెలియజేశారు

ధాయ్ పార్లమెంటురద్దు

(1వ పేజీ తరువాయి)

మూడునెలికాలం అధికారుల పూర్తిసహకారంతో ప్రభుత్వాన్ని తన అధీనంలో ఉంచుకున్నారని పదాతిదళం అధిపతి థన్‌పూయి మార్షల్ జనరల్ ప్రసాద్ చరుస్తియనీను గురించి ప్రకటన ఏమీవెలువడక పోయినా ఆయన మార్షల్‌ను సమర్థిస్తూనే ఉన్నట్లు తెలియవస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

అతిముఖ్యమైన జాతీయబడ్జెట్‌పై ఓటింగులో ఓటింగ్ జరుగనుండగా ప్రధాని మార్షల్ కిట్టికచోరన్ ఈ అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

మార్షల్‌తోనూ పార్టీకాన్సిల్‌తోనూ చర్చలకై అమెరికా రాయబారి లియోనార్డ్ అంగర్ జాతీయఅసెంబ్లీకిచేరినతరువాతఎమి 41 మంది సభ్యుల బృందం ఆ భవనాన్ని చుట్టుముట్టింది.

ఇండియాపై ఫిర్యాదుకు పాక్ విఫలయత్నం

ఐక్యరాజ్యసమితి నవంబర్ 17

(పి. టి. ఐ)

ప్రస్తుత సరిహద్దు ప్రదేశాలు యుద్ధంగా పర్యవసిస్తే భారతదేశంపై బంగ్లా సమస్యను పురస్కరించుకొని భద్రతా మండలిలో పిర్యాదులేసుకురావద్దని పాకిస్తానుకు భద్రతా మండలిలోని మిత్రదేశాలు సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది

శాశ్వత సభ్యత్వంగల దేశాలు పాకిస్తాన్ యత్నాలను వమ్ముచేసుకోవడంలేదు.

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్) నవంబర్ 17 (పి టి ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వం నిగ్రహంతో ఓర్పుతో వ్యవహరించి తూర్పుబెంగాల్‌లో పరిస్థితిని సంయమనతో ఎదుర్కొనాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి శ్రీ కె. బి అండర్సన్ విజ్ఞప్తి చేసారు.

ఐక్యరాజ్యసమితి జాలూకు వక్త మధ్యాహ్న సంఘం సమావేశంలో నిన్న సిరాయుడీకరణపై చర్చలో పాల్గొంటూ శ్రీ అండర్సన్ పాలకుగా ఈ విషయం ప్రస్తావించారు

స్థానిక ప్రజలు స్వేచ్ఛాయుత జాతీయ పరజంలో వ్యక్తం చేసే అభిప్రాయానికి విలువ ఇచ్చి, మానవ హక్కులకు విలువ ఇవ్వడం ఈ అంశాలు ఆధారంగాగల రాజకీయ పరిష్కారం మాత్రమే నేడు అవసరమని తూర్పుబెంగాల్ సమస్య పరిష్కారానికి ప్రస్తుత పరిస్థితులలో ఇదొక్కటే మార్గమని శ్రీ అండర్సన్ అన్నారు

డెన్మార్క్ మంత్రి వాదనను దత్తరపక్షం చేసేపక్షాన్ను తాను విసియోగించుకుంటానని పాకిస్తాన్ ప్రతినిధి ప్రకటించారు. బహుశా ఆయన రేపునమాధానమివ్వవచ్చు,

డెన్మార్క్ విదేశాంగమంత్రి అండర్సన్ ప్రసంగంలో పరిస్థితిని సింహావలోకనం చేస్తూ అంతర్జాతీయరంగం శాంతిస్థిరతను గురించి కొంత ఆశాభావం వ్యక్తం చేయడానికి అనుగుణమైన పరిస్థితులు ఏర్పడినాయనీ, యూరప్‌లో పశ్చిమజర్మనీ, తూర్పుజర్మనీలమధ్య సంబంధాలు పరస్పరనీయంగా మెరుగుపడినప్పటికీ తూర్పుబెంగాల్, వియత్నామ్‌లలో మాత్రం దురదృష్టవశాత్తు ఆందోళనకరమైన పరిస్థితి ఏర్పడిఉన్నదని అన్నారు

శ్రీ అండర్సన్ ఇలా అన్నారు. "గత మార్చినెలనుండి తూర్పుబెంగాల్‌లో జరుగుతున్న సంఘటనల మూలంగా ఉత్పన్నమైన సమస్యలు ప్రపంచంలోని వివిధదేశాలకు ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపర్చడానికీ, తూర్పుబెంగాల్‌నుండి ఇండియాకు వలస వస్తున్న లక్షలాదిమంది శరణార్థులు వదులుతున్న ఇక్కట్లను తూర్పుబెంగాల్‌లో ప్రజలు పడుతున్న బాధలను తగ్గించడానికి సమితి సెక్రటరీ జనరల్ చేస్తున్న యత్నాలను నేను అభినందిస్తున్నాను. ఈ యత్నాలు కొంతమేరకు ఫలించినప్పటికీ పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది"

సామరస్యం, శాంతికాముకత్వం, మానవతా దృక్పథితో రూపొందే రాజకీయ పరిష్కారం ద్వారా మాత్రమే దీనికి సంబంధించి మౌలికమైన చిక్కులను విడదీయగలమని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ తాను సమర్పించిన వార్షిక నివేదిక ఉపోద్ఘాతంలో ఈసమస్య కీలకాంశాన్ని చెప్పారనీ ఇతర దేశాలవలెనే డెన్మార్క్‌కూడా పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసిందనీ. పాకిస్తానీ ప్రభుత్వం నిగ్రహంతో, ఓర్పుతోవ్యవహరించి తూర్పుబెంగాల్‌లో హింసాకాండను నిలిపివేయాలని కోరుతున్నదనీ శ్రీ అండర్సన్ అన్నారు.

స్థానిక ప్రజలు స్వేచ్ఛాయిలో జాతీయపరజంలో వ్యక్తంచేసేఅభిప్రాయానికి మానవ హక్కులకూ విలువఇచ్చి, ఈ దృష్టితో రూపొందించే రాజకీయ పరిష్కారం మాత్రమే ఈ సమస్యను తీర్చగలుగుతుందని శ్రీ అండర్సన్ అన్నారు

తమ భవిష్యత్తును గురించి తామే నిర్ణయించుకొనడానికి ప్రజలకు గల హక్కును గురించి మానవ హక్కులను గురించి వేలాకోటి సమితి అలుకు తృతీయ సంఘం సమావేశంలో చర్చించారు

భారత ప్రతినిధివర్గ నాయకులో ఒకరయిన పార్లమెంటు సభ్యుడు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన సమితి తృతీయ సంఘం సమావేశంలో తూర్పు బెంగాల్‌లో మానవ హక్కుల నిరాకరణ గురించి అన్యాపదేశంగా చెప్పారు

జాతి విచక్షణ కర్మాలకు ఉద్దేశించిన నియమావళిని భారత దేశం కూడా సమర్థిస్తూ మానవ హక్కుల సాధనకు ఈ నియమావళి కూడా ఒక సాధనమనే భావంతో దీనిని బలపర్చిస్తున్నామనీ శ్రీ ఆరిఫ్ అన్నారు అయన ఇలా అన్నారు

"రాజకీయ, ఆర్థిక సామీప్య, సాంస్కృతిక రంగాలలో ప్రజల హక్కులను హరించినప్పుడు తిరుగుబాటు రూపు నస్తుతు అసంతృప్తి చెలరేగి చివరకు క్రియాత్మక రూపం ధరిస్తుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రజల ప్రాథమికహక్కులను తృప్తీకరించడంగానీ దమనకాండద్వారా అణచివేయడంగానీ సాధ్యంకాదు దమనకాండ బహిరంగంగా సాగినప్పుడు ఈ కీలక తత్వాన్నిచూచి భయపడిన ప్రజలు పెద్ద సంఖ్యలో దూరప్రాంతాలకు వలసపోతారు. దైర్య సాహసాలు మొక్కవోని వారు అక్కడే నిలిచి చివరివరకు పోరాడతారు" అని ఆయన ప్రకటించారు.

విజయవాడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరు

విజయవాడ, నవంబర్ 17 (పి టి ఐ)

విద్యార్థులు సమ్మెను విరమించిన ఒక్కరోజే ప్రభుత్వ కళాశాల నేడు పనియే ప్రారంభించినది. మిగతా మూడు కళాశాలలు సోమవారంనుండి పనిచేస్తాయి అంధ్ర, వీరేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సమితి నిన్న సమావేశమై పదహారు దినాలుగా కొనసాగిన సమ్మెను విరమించడానికి నిర్ణయించింది.

కాకినాడలోని పి.ఆర్ ప్రభుత్వకళాశాల విద్యార్థులు రేపే సంప్రదాయబద్ధంగా సమ్మె కొనసాగిస్తూ ఉన్నారని కళాశాల అధికారులు అంటున్నారు.

ఆంధ్ర వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులసంఘపు కార్యాచరణ సమితి అధ్యక్షులు ఎవి. రత్నం ఒకప్రకటికా పత్రంలో ఈ సంప్రదాయ పరుకు మార్కులలో నిమిత్త లేకుండా విద్యార్థులను ఇంగ్లీషు మీడియంలో చేర్చుకోవాలని ఇరవై మంది మాత్రం ఇంగ్లీషులో నిలుబడితాత్కాలికమార్పులు పని నడవాలని ఇంగ్లీషు మీడియంలో చర్చుకుంటారని తెలియజేశారు

సమ్మెవిరమణకు విద్యార్థి పరిషత్తు వ్యతిరేకత

అఖిలభారతీయ విద్యార్థిపరిషత్ రాష్ట్రీయ అధ్యక్షుడు గోగ్ కార్యదర్శి వీ. వెంకటేశ్వరు ప్రభుత్వం విద్యార్థులకోర్కెలనుఅన్నింటినీ ఆమోదించలేదని అందువల్ల సమ్మెను కొనసాగించవలసినదిగా విద్యార్థులను కోరారు. విద్యార్థుల అన్ని కోర్కెలపై ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించడానికి ప్రభుత్వం కృషిచేయాలని ఆయనకోరారు

అత్మహత్య ప్రయత్నం నేరం కాదాని కమిషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబర్ 17 (యు.ఎన్.ఐ)

ఆత్మహత్యాప్రయత్నాన్ని మనదేశంలో నేరంగా పరిగణించరాదని లా కమిషన్ సిఫార్సుచేసినది

ఈ విషయంలో ఇప్పుడున్న శాసనాలు కఠినంగాఉన్నాయనిఅన్నారు. వాటిని తొలగించాలనిసూచించినది.

క్రీడాభూమి

డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ పోటీలో బెంగాల్ జట్టు సెమీఫైనల్స్ చేరిక

న్యూఢిల్లీ, నవంబర్ 17 (యు ఎన్ ఐ)

నేడుఢిల్లీ డి సి ఎమ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో కలకత్తాకు చెందిన తూర్పు బెంగాల్ రెజిమెంటుకు చెందిన గోర్ఖా బ్రిగేడ్ జట్టును 2-0 పాయింట్లతో సెమీఫైనల్ చేరుకుంది

40 నిమిషాలపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో తూర్పుబెంగాల్ జట్టు బాలచదుకుగా ఆడుతూ ప్రత్యర్థివర్గమైన గోర్ఖా బ్రిగేడ్ జట్టును ముప్పుతిప్పలుపెట్టుకొనియుకుండా చేసింది

గోర్ఖా బ్రిగేడ్‌జట్టు తమకు లభించిన కొద్ది అవకాశాలనుకూడా సరిగా సద్వినియోగం చేసుకొనలేక బంతిని సరిగా కొట్టలేక ఆటలో పాయింట్లు పోగొట్టుకున్నారు

* * *

మార్చిలో నగరంలో జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైదరాబాద్ నవంబర్ 17 (పి టి ఐ)

వచ్చే ఫిబ్రవరి 3 నుండి 8 వరకు 18 వ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతాయి

జాతీయ టెల్కో బాక్సింగ్‌సమాఖ్య ఈ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించడానికి అనుమతించిందని రాష్ట్రబాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జి. టి. మూర్తి చెప్పారు

* * *

అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీ

హైదరాబాదు నవంబర్ 17

గులామ్ అహ్మద్ ట్రాఫీకోసం ఇక్కడ జరుగుతున్న డివిజనుల అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీల సందర్భంగా తమిళనాడు, మైసూరు మధ్య జరుగుతున్న ఆటలో తమిళనాడు జట్టు నేడు మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 29 పరుగులు చేసారు. మైసూరు మొదటి ఇన్నింగ్స్ 240 పరుగులు.

* * *

మదర్సా అలియా శతదినోత్సవ ఆటల పోటీలు

హైదరాబాద్ నవంబర్ 17

నగరంలోని జూనియర్ కాలేజీ (మదర్సా-ఆలియా) శతదినోత్సవ సందర్భంగా 1971-72 సంవత్సర ఆటల పోటీలు నిర్వహించబడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామ్‌సన్ రామకృష్ణయ్య పత్రికా ప్రకటనలో తెలియజేశారు

క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కబడీ, టేబిల్ టెన్నిస్ సింగిల్స్ డబుల్స్‌లో పోటీలు జరుగుతాయి

పోటీలో పాలొనే టీములు వరుసగా రు 15, రు 10లు రు 10లు, రు. 5లు రు. 5లు, రు. 2లు రు. 2లు చొప్పున బహుమతులు ఈ నెల 28వ తేదీలోగా పంపవలసి యుంటుంది

పైనుండులు జూనియర్ కాలేజీల విద్యార్థులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనటానికి అర్హులు.

ఇతర వివరాలు అలియా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చును

* * *

త్వరలో భారతీయ బాడ్మింటన్ జట్టు శ్రీ లంక సందర్శన

ఇటర్‌పూర్, నవంబరు 17 (పి టి ఐ)

శ్రీ లంక బాడ్మింటన్ అసోసియేషన్ ఆహ్వానంపై దేశంలోని రెండు ప్రముఖరాష్ట్రాలనుండి బాడ్మింటన్ క్రీడాకారులజట్టు శ్రీ లంక సందర్శిస్తుంది

ఈ సందర్శనకు సంబంధించిన వివరాలు ఈ నెల 26న భారతీయ బాడ్మింటన్ ఎసోసియేషన్ కార్యవర్గం బొంబాయిలో జరిపే సమావేశంలో నిర్ణయమౌతాయి.

జనవాక్యం

ప్రమాదకరమైన రైల్వే వంతెన

ఆర్యా,

ఉత్తర, దక్షిణ లాలాగూడ, లాలాపేట, మౌలాలి కుషయగూడ, తారనాక,చిలకల్, మల్కాజిగిరి, మున్సుగు బోట్ల నుండి సికింద్రాబాద్ స్టేషనుకు వాహనాలు మెట్లుగూడ మీదుగా వచ్చిపోతుంటాయి. కాని ఈ రోడ్డు వెడల్పు చాలా తక్కువగా ఉన్నందున దానిపై రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. ఉదాహరణకు రెండు బస్సులు ఎదురైనపుడు, లేక ఒక దానిని మరొకటి దాటి పోవలసి వచ్చినపుడు చాలా కష్టపడుతోంది. ఇటువంటి సందర్భాలలో సైకిళ్ళు, ఆటోలు మున్సుగు వాహనాలు నడిపే వారు తంచు ప్రమాదాలకు గురవుతున్నారు.

మరో ముఖ్యవిషయం ఏమనగా, పైన ఉదహరించిన బోట్ల నుండి వచ్చిపోయే వాహనాలతో పాటు సికింద్రాబాద్ స్టేషన్ నుండి తామాలగుడు యూనివర్సిటీ, ముషీరాబాద్ మున్సుగుబోట్ల మీదుగా వెళ్లే వాహనాలు అలిపేంట్ బిడ్డి క్రిందుగా పోవలసి ఉన్నది

అనేక బోట్లకు పోయే వాహనాలన్నీ ఈ ఒక్క బిడ్డి ద్వారానే వెళ్లవలసి రావడంతో ఈ బిడ్డి వద్ద రద్దీబాగా అధికంగా ఉండి ఇక్కడ అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి ముఖ్యంగా పాదచారులు సైకిళ్ల మీద వెళ్లేవారు ఈ ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారు

మెట్టుగూడ రోడ్డు మీద, అలిపేంట్ బిడ్డి వద్ద కూడా అధికంగా ఉన్న రాకపోకల రద్దీని తగ్గించే నిమిత్తం ఈ క్రింది సూచనలను పరిశీలించ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

ఉత్తర లాలాగూడ, మౌలాలి,లాలాపేట, శాంతినగర్, కుషయగూడ తదితరబోట్లకు వెళ్లే బస్సులు మార్గాన్ని సికింద్రాబాద్ స్టేషన్ నుండి హిమాయత్‌నగర్ దారస్తా, రామానగరం, రేల్ నిలయం, ఇండియన్ ఆయిల్ కంపెనీ, వహాబ్ హనుమాన్ మందిరం, తుకారాంగేటు, నేతాజీ విగ్రహాల మీదుగా న్యూబిడ్డి వద్ద ప్రస్తుత మార్గంలో తిరువవచ్చు

మల్కాజిగిరి వెళ్లే బస్సుల మార్గాన్ని లాలాగూడ స్టేషన్, రైల్వే శ్రీ రామమందిరం లక్ష్మీదుగా రైల్వే బారికేడ్ మార్గమిక పాఠశాల వద్ద ప్రస్తుత మార్గంలో తిరవవచ్చు

ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కంపెనీ వరకు రోడ్డు ఉన్నది. వహాబ్ హనుమాన్ మందిరం వద్దనుండి రైల్వే స్టేషన్ మీదుగా న్యూబిడ్డి వరకు మంచి మార్గం ఉన్నది. ఇండియన్ ఆయిల్ కంపెనీ నుండి హనుమాన్ మందిరం వరకురోడ్డును కలపాలి ఒక వేళ రేల్ నిలయంవద్ద ఆర్. ఆర్ నీ ముఖద్వారం నుండి నేరుగా ఇండియన్ ఆయిల్ కంపెనీ వంక రైల్వే వారిసహకారంతో రోడు నిర్మిస్తే బాగుంటుంది

అధికారులు ఈ విషయాలను తమ గంగా పరిశీలించి పైన పేర్కొన్న మార్గాలలో వాహనాల రద్దీని తగ్గించి తద్వారా ప్రమాదాలను నివారించడానికి కృషి చేశారని విజ్ఞప్తి చేస్తున్నాను

ఉత్తర లాలాగూడ, మౌలాలి,లాలాపేట, శాంతినగర్, కుషయగూడ తదితరబోట్లకు వెళ్లే బస్సుల మార్గాన్ని సికింద్రాబాద్ స్టేషన్ నుండి హిమాయత్‌నగర్ దారస్తా, రామానగరం, రేల్ నిలయం, ఇండియన్ ఆయిల్ కంపెనీ, వహాబ్ హనుమాన్ మందిరం, తుకారాంగేటు, నేతాజీ విగ్రహాల మీదుగా న్యూబిడ్డి వద్ద ప్రస్తుత మార్గంలో తిరువవచ్చు

మల్కాజిగిరి వెళ్లే బస్సుల మార్గాన్ని లాలాగూడ స్టేషన్, రైల్వే శ్రీ రామమందిరం లక్ష్మీదుగా రైల్వే బారికేడ్ మార్గమిక పాఠశాల వద్ద ప్రస్తుత మార్గంలో తిరవవచ్చు

ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కంపెనీ వరకు రోడు ఉన్నది. వహాబ్ హనుమాన్ మందిరం వద్ద నుండి రైల్వే స్టేషన్ మీదుగా న్యూబిడ్డి వరకు మంచి మార్గం ఉన్నది. ఇండియన్ ఆయిల్ కంపెనీ నుండి హనుమాన్ మందిరం వరకురోడ్డును కలపాలి ఒక వేళ రేల్ నిలయంవద్ద ఆర్. ఆర్ నీ ముఖద్వారం నుండి నేరుగా ఇండియన్ ఆయిల్ కంపెనీ వంక రైల్వే వారిసహకారంతో రోడు నిర్మిస్తే బాగుంటుంది

అధికారులు ఈ విషయాలను తమ గంగా పరిశీల

వెనుకబడిన వర్గాల హరిజన సంక్షేమ సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

సికింద్రాబాదు, నవంబర్ 17

సికింద్రాబాదు కంటోన్మెంట్ పరిధిలో వెనుకబడిన తరగతులు, పేద వర్గాలవారు, హరిజనులు, గిరిజనుల సంక్షేమం ఏర్పాటుచేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

శ్రీ ఎస్. ఆర్. వెంకటేశ్, విద్యాసంఘ మాజీ సభ్యులు శ్రీ అ. జయరాం, అధ్యక్షులుగా వెనుకబడిన తరగతుల సంఘం కన్వీనర్ శ్రీ దమ్మాలాల్ యాదవ్, శ్రీ కె. పి. యాదవ్ మాజీ డిప్యూటి మేయర్ శ్రీ వి. వెంకట్, శ్రీ ఎల్. నారాయణ తదితరులు ప్రసంగిస్తూ వెనుకబడిన వర్గాలు హరిజనులకు జరిగిన అన్యాయాలను వివరించారు.

దోమలపల్లికి ఉన్నత పాఠశాల

మునుగోడు, నవంబర్ 17

మునుగోడు నియోజకవర్గంలోని దోమలపల్లి ప్రైమరీ స్కూల్‌ను ఉన్నత పాఠశాలగా స్థాయికి మార్చారు.

నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జగన్నాథరావు ఈ పాఠశాలలో ఎనిమిదవ తరగతికి ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కుందూరు జంగారెడ్డి అధ్యక్షత వహించారు.

పదానోపాధ్యాయుడు శ్రీ పైడి రంగారావు నివేదిక సమర్పించారు. సమితి అధ్యక్షుడు శ్రీ వి. పుల్లారెడ్డి, జిల్లాపరిషత్ ఉపకార్యదర్శి (విద్యాశాఖ) శ్రీ రామమోహనరావు తదితరులు ప్రసంగించారు.

అంతకుముందు సర్వశ్రీ బి. కృష్ణారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీనివాసులు వందన సమర్పణ చేసారు.

కామారెడ్డిలో గంగపుత్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన

కామారెడ్డి, నవంబర్ 17

గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి శ్రీ కుంటిసర్వయ్య గత ఆదివారం నాడు ఒక్కడ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంలో జరిగిన సభకు లాయర్ నాయకులు శ్రీ బి. కాలయ్య అధ్యక్షత వహించారు.

మత్స్య పారిశ్రామికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలగురించి పారిశ్రామిక సంఘాలు ఏర్పాటు చేయవలసినఆవశ్యకత గురించి కే. దేవయ్య పారిశ్రామిక సంఘ కార్యదర్శి శ్రీ సత్యనారాణ వివరించారు. గంగపుత్రులకు విద్యావిజ్ఞానాలు గరపవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ వి. రాజయ్య వివరించారు. వారి సామాజిక ఆర్థిక పరిస్థితులను గురించి శ్రీ వి. నారాయణ వివరించారు.

తమిళనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యాలయం పక్క పోలీస్ కాపలా

మద్రాస్, నవంబర్ 17 (యు ఎన్ ఐ)

తమిళనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పరిపాలన కార్యాలయం 'సత్యమూర్తి భవన్' వద్ద పోలీస్ కాపలా ఏర్పాటు చేసారు. ఈ కార్యాలయాన్ని నలగురు కానిస్టేబుళ్లు కాపలా కాస్తున్నారు.

ఢిల్లీ, తిరుచూరలో మాదిరిగా అధికార కాంగ్రెస్ ఈ కార్యాలయాన్ని ఆక్రమించుకోగలదనుటూహించిన పరిణామాలను పురస్కరించుకొని ప్రతిపక్ష కాంగ్రెస్ పోలీస్ సహాయాన్ని కోరగా ఈ చర్య గైకొన్నట్లు తెలుస్తున్నది.

నల్లగొండలో నీటిపారుదల పథకాల అమలుకు కమిటీ

నల్లగొండ, నవంబర్ 17

నల్గొండజిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో ప్రజాశాఖ, ప్రజాశాఖేతర పథకాలకింద వివిధ కార్యాలయాలు చేపట్టిన పనులను సమీక్షించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయితీ పరిపాలనాని వేదికలను సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిబ్బందినధ్యులను ఆంధ్రప్రదేశ్ రెడ్‌క్రాస్ సంఘం సభ్యులుగా చేర్చుకోబడినారు. ఇంకా ఈ సమావేశంలో 1970-71 సంవత్సరానికి సంబంధించిన ఖర్చులను కూడా ఆమోదించారు.

నమాదార, చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ. జానారెడ్డి, సమావేశంలో ప్రసంగిస్తూ తిరుపునివారణ పథకాలకింద చేపట్టిన పనులను సమీక్షించారు. కలెక్టరు జిల్లాపరిషత్తు అధ్యక్షునితో కూడిన చిన్నతరహా నీటిపారుదల పథకాలను అమలుపర్చడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మాజీమంత్రి శ్రీ పుల్లారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు శ్రీ నిమ్మలరాములు ప్రసంగిస్తూ భూమి కేటాయింపు త్వరగా పరిష్కరించాలని కోరారు. నూర్యాపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీరామారావు యీ సమావేశంలో ప్రసంగిస్తూ కుటుంబనియంత్రణ సిబ్బంది సభ్యులు పంచాయితీ సమితి సిబ్బంది సభ్యులు కమిటీ సమావేశాలకు హాజరవాలని కోరారు.

జిల్లాకలెక్టరు యీసమావేశంలో ప్రసంగిస్తూ యిందు సలాకోరకు భూమిని సేకరించడానికి త్వరలోనే చర్యతీసుకొంటామన్నారు.

చిల్లూరు, వీణవంక గ్రామాల మధ్య కొత్తరోడ్డు నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబాబాద్, నవంబర్ 17

కరీంనగర్ జిల్లా మహబూబాబాద్ పంచాయితీ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలకుగాను 55 వేల రూపాయలు ఇటీవల జిల్లా పరిషత్ మంజూరు చేసింది. ఈ మొత్తం నుండి ఇంతకుంట గ్రామంలోని సెకండరీ పాఠశాలలో 2 అదనపు గదులు నిర్మించడానికై 10 వేల రూపాయలు, ఎల్కతుర్తి గ్రామంలోని సెకండరీ పాఠశాలలో ఒక అదనపు గది నిర్మాణానికై 5 వేల రూపాయలు, చిల్లూరు నుండి రెడ్డిపల్లి ద్వారా వీణవంక గ్రామానికి కొత్త రోడు నిర్మాణానికై 40 వేల రూపాయలు వ్యయం చేస్తారు.

భారత జర్నలిజంపై పరిశోధన జరిపిన జపాన్ వ్యక్తికి డాక్టరేట్

టోక్యో, నవంబర్ 17 (పి టి ఐ)

400 సంవత్సరాల భారత జర్నలిజం చరిత్రపై పరిశోధన చేసినందుకు షినిచి హసేగవా అనే 69 సంవత్సరాల వ్యక్తికి టోక్యోలోని కియో విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ ఇచ్చింది.

హసేగవా గతంలో జర్నలిస్టుగా పని చేసారు. 1930 ప్రాంతంలో మిత్ర రాజ్య సమితి వార్తలను పంపేందుకు ఆయన జపాన్‌లో విలేకరిగా ఉన్నారు. యునైటెడ్ జపాన్ శాఖ ప్రతినిధిగాను, జపాన్ టైమ్స్ విలేకరిగాను ఆయన భారతదేశం సందర్శించారు.

సంగమేశ్వరస్వామి దేవస్థాన కమిటీ

జహీరాబాద్, నవంబర్ 17

మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా కెహరాసంగెమ్ గ్రామంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తలుగా ఈ క్రింది వారిని నియమించినట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇటీవల ప్రకటించారు.

శ్రీయుతులు సంగప్ప, పటేలు (జహీరాసంగెమ్) బెన్నప్ప, పటేలు (జహీరాసంగెమ్) టి. ధర్మారెడ్డి (తమ్మునిపల్లి) రామచంద్రరావు (సింగితం) పిరప్ప పటేలు (ధ్యావరంపల్లి) నానారావు (న్యాలకల్) రామయ్య (జహీరాసంగెమ్)

విదేశీ పెట్టుబడులలో వాంఛనీయమైన మార్పు

రాజ్యసభలో ఆర్థికమంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 17 (పి.టి.ఐ) (యు.ఎన్.ఐ)

భారతదేశంలో విదేశీ పైవేటు పెట్టుబడులు మొత్తం 1970 మార్చి నెలాఖరు నాటికి 1 208 కోటి రూపాయలకు, 1963 సంవత్సరాలలో అంటే 614 కోటి రూపాయల్లో రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న తెలియజేశారు.

విదేశీ పైవేటు పెట్టుబడులను పరిపక్వం చెందిన అభివృద్ధి దశకు అనుగుణంగా మారుతున్న విధానానికి అనుగుణంగా ఉండాలని శ్రీ చవాన్ అన్నారు. ప్రస్తుతం యీ విధానంలో మార్పులు తెచ్చుకోవలసి ఉందా అని అయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశ్నకు జవాబుగా నమోదాన్లో అర్థికమంత్రి పై విధంగా తెలిపారు. సమస్యలు అనుకూలమైన విధానం ప్రకారం పెట్టుబడులను పెట్టడం జరుగుతుందని ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉండాలని శ్రీ చవాన్ అన్నారు. ప్రభుత్వం యీ విధానంలో మార్పులు తెచ్చుకోవలసి ఉందా అని అయన చెప్పారు.

శ్రీ త్రిరామ రెడ్డి ప్రశ్నకు జవాబుగా నమోదాన్లో అర్థికమంత్రి పై విధంగా తెలిపారు. సమస్యలు అనుకూలమైన విధానం ప్రకారం పెట్టుబడులను పెట్టడం జరుగుతుందని శ్రీ చవాన్ అన్నారు. ప్రభుత్వం యీ విధానంలో మార్పులు తెచ్చుకోవలసి ఉందా అని అయన చెప్పారు.

శ్రీ త్రిరామ రెడ్డి ప్రశ్నకు జవాబుగా నమోదాన్లో అర్థికమంత్రి పై విధంగా తెలిపారు. సమస్యలు అనుకూలమైన విధానం ప్రకారం పెట్టుబడులను పెట్టడం జరుగుతుందని శ్రీ చవాన్ అన్నారు. ప్రభుత్వం యీ విధానంలో మార్పులు తెచ్చుకోవలసి ఉందా అని అయన చెప్పారు.

ముక్తి మార్గాన్ని ఎరిగిన బాలయోగి

న్యూఢిల్లీ, నవంబర్ 17 [యు.ఎన్.ఐ]

రంగారెడ్డి జిల్లా ముక్తిమార్గం చూపుతూ నడవాలని చెబుతూ సర్వజిత్తు బాలయోగేశ్వర్ నంతాదేవి మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రం నుంచి మూలా నదిపై ఉన్న ఒక చిన్నపాలం వద్ద జీవసమాధి అయినట్లు తెలిసింది. "దేవుడు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి అనే విశ్వాసం కలిగి ఉండాలి. ఇదే ఉత్తర ప్రదేశ్‌లోని గవర్నర్ సమీపానగల పాఠశాలలో చదువుతున్న ఆ బాలుడు తాను తాత్కాలికమైన దేహం కాదని, ఆత్మ అని నిరూపించాలని" ఆ బాలుడు యస్.ఐ.ఎల్ విలేకరులతో చెప్పారు. "సామాన్య జనానికి ముక్తి మార్గానికి సంబంధించిన జ్ఞానప్రజ్ఞానాన్ని అందజేయాలన్నదే నా లక్ష్యమని" ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న జాతీయ సంకీర్ణ విధానాలు ఈ దేశంలో తాను జరపనున్న పర్యటనవల్ల అంతం కాగలవని అయన అన్నారు.

దేశంలోనే కాకుండా అమెరికా బిటన్, పశ్చిమ జర్మనీలోనూ చెక్కు శాఖలు గల దివ్యజ్ఞానజ్యోతి సమాజానికి అధ్యక్షుడుగా అధిపతి.

వరంగల్ జిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి పథకం

వరంగల్, నవంబర్ 17

వరంగల్ జిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఒక దీర్ఘకాలిక పథకాన్ని రూపొందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల వరంగల్ పర్యటనప్పుడు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు సమాధానమిస్తూ ఉపగ్రహం రూపొందించే బాధ్యతను సంబంధిత శాఖలకు అప్పగిస్తానని వరంగల్ జిల్లాలో పర్యటించి ఆ ప్రదేశాన్ని సమగ్రంగా పరిశీలించి మత్స్య శాఖ డైరెక్టర్‌ను కోరుతానని చెప్పారు.

శ్రీ డి. ఎస్. స్వామి నాయకత్వం వహించిన ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు పి. వీరాలు, ఎ. కొమరయ్య, పులి చిన్న వీరాలు తదితరులు కేంద్ర సహకార కార్యదర్శి శ్రీ సత్యనారాయణ కూడా కలరు.

భానాపూర్‌లో ఆస్పత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు

భానాపూర్, నవంబర్ 17

అదిలాబాద్ జిల్లా భానాపూర్ పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం గత బుధవారంనాడు సమితి అధ్యక్షుడు శ్రీ కె. నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.

పెంబి గ్రామ సర్పంచుగా ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ చల్లపోశన్నను మొదటి స్థాయి సంఘం సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు పెంబి గ్రామసర్పంచ్‌గా ఉన్న శ్రీ వి. రాంరెడ్డి రాజీనామాపై ఈ ఖాళీ ఏర్పడింది.

ఆదిలాబాద్ జిల్లా ప్రధ్య, ఆరోగ్యాధికారి డాక్టర్ సుందర్ సింగ్ రావు మాట్లాడుతూ భానాపూర్‌లో 20 పడకల సౌకర్యంగల ఆస్పత్రి భవనం నిర్మించడానికై పట్టణ పంచాయితీ ఇరవై వేలరూపాయలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ భవనానికి ఇతర అవసరాల నిమిత్తం ప్రజల నుండి విరాళాల రూపంగా ధనం సేకరించాలని అయన సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేసారు. అప్పటి భవనానికి కావలసిన పరికరాలు సంపాదించడానికి ప్రయత్నించగలనని అయన భాగ్యానం చేసారు.

గత సంవత్సరం 70 ట్యూబెక్టమీ చికిత్సలు నిర్వహించామనీ, ఈ నెలలో కనీసం 150 శస్త్రచికిత్సలు జరపడానికి కృషి చేయాలని డాక్టర్‌రావు వివరించారు.

కర్నూలోని జిల్లా ప్రత్యేక వ్యవసాయాధికారి శ్రీ వెంకట్‌రెడ్డి పాల్గొంటారు.

బి. డి. వో శ్రీ ఎస్. హనుమంతరావు వందన సమర్పణ చేసారు.

ఆర్మూరుగీతాకాన్వెంట్ వార్షికోత్సవం

ఆర్మూరు, నవంబర్ 17

ఆర్మూరులోని గీతా కాన్వెంట్ విద్యాలయ ప్రథమ వార్షికోత్సవం 14వ తేదీ నాడు జరిగినది. శ్రీ ప్రద్యుమ్నాచార్యులింగోజి అధ్యక్షత వహించారు. విద్యా కార్యదర్శి శ్రీ పం.రాధాకిషన్ నివేదికను శ్రీ వి. శాంతారావు చదివారు. విన్సిపాల్ శ్రీ టి. నరసింహం ఉపాధ్యాయులు విద్యార్థులను సరియైనమార్గంలోనడపాలని సూచించారు.

శ్రీ రుద్రదేవిశాస్త్రి పౌరాణికవిద్య, నేటి విద్యార్థుల జీవితమ్యాన్ని వివరించారు.

నిజామాబాద్ గీతాకాన్వెంట్ విద్యార్థులు యోగనాలు ప్రదర్శించారు.

బోధన్ మార్కండేయ సహకారసంఘం అధ్యక్షుడు పండిత శివలింగు బహుమతి ప్రదానంచేశారు. శ్రీ కాశీనాథరావు కృతజ్ఞత అర్పించారు.

నగరంలో పోలీస్ కాలనీ నిర్మాణానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, నవంబరు 17

నగరంలో పోలీస్ కాలనీ నిర్మాణానికై 250 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని అభ్యర్థించనున్నారు.

సంబంధిత శాఖ మంత్రి శ్రీ కె. జువంగారెడ్డి నాయకత్వాన ఏడుగురు సభ్యులగల ఒక ప్రతినిధివర్గం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ జనరల్ శ్రీ టి. ఎస్. కళ్యాణరావును కలుసుకొని ఈ విషయం లో ఒక మెమొరాండం సమర్పించారు.

తమ సమస్యను గురించి ఇంటి అద్దె, వేతనాలపెంపు, సీటీ అలవెన్సు, యూనిఫారం అలవెన్సులు ఇవ్వాలని, సబ్-ఇన్స్పెక్టరు, హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసు కానిస్టేబుళ్ళు, స్టేషన్ రిమ్యూనరేషన్-ఇన్స్పెక్టర్లు, హావల్దార్ మేజర్ జీతాలు పెంచాలని మెమొరాండంలో కోరారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ప్రతినిధివర్గం కోరింది.

తమ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని శ్రీ కళ్యాణరావు ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

అమెరికా దిగుమతులపై 15శాతం సర్చార్జీ

బిల్లును సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, నవంబర్ 17 (ఎపి)

వస్తువులపై 10శాతం సర్చార్జీపాటే అమెరికా దిగుమతులపై 15శాతం సర్చార్జీ విధించినికి, అమెరికాలో దిగుమతి అయ్యే సరకులకు కోటాలు నిర్ణయించడానికి సెనెట్ నిన్నటికి విస్తృతాధికారాలిస్తూ సెనేట్ నిన్న బిల్లుఆమోదించినది.

ఈ బిల్లుకు అనుకూలంగా 52 ప్రతికూలంగా 29 వోట్లువచ్చాయి.

రిపబ్లికన్ ప్రతినిధి సెనేటర్ జాన్ టి. బెన్నెట్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం యీ బిల్లును కోరలేనిది యీ బిల్లులోని అంశాలను ఇప్పుడే అమలు చేయాలని కూడా యోచించలేదని చెప్పారు.

అమెరికా విదేశీమారకం నిల్వలు పరిస్థితి దృష్ట్యాపైనే ప్రెసిడెంట్ నిక్సన్ యీ బిల్లును అమలు చేస్తారని కూడా అయన చెప్పారు. వస్తువు పాతిపదికగాను దేశం ప్రాతిపదికగాను యీ సర్చార్జీ కోటాలు విధించడానికి బిల్లులో అవకాశం ఉన్నది.

సర్వేలులో 23వ తేదీన గురుకులవిద్యాలయానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 17

నల్లగొండజిల్లా సర్వేలు గ్రామంలో ప్రభుత్వం నెలకొల్పుతున్న గురుకుల విద్యాలయానికి ఈనెల 23వతేదీ మంగళవారంనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార శాఖమంత్రి శ్రీ అక్కిరాజు భానుదేవరావు అధ్యక్షతవహిస్తారు.

గురుకుల విద్యాలయం నిర్మాణానికి భూమి 40 యకరాలు రూ మి 15 వేల రూపాయలు నగదు సర్వేలు సర్వోదయ ట్రస్టువారు విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారనీ రాష్ట్రంలోఇదిప్రథమ గురుకుల విద్యాలయమనీ, వివిధ విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులలో యోగ్యులైనవారిని ఎంపికచేసి ఈ గురుకుల విద్యాలయంలో చేర్చుకుంటారనీ, విద్యార్థులకు వసతి భోజనసౌకర్యాలు ఏర్పాటు చేస్తారనీ, శ్రీ ఎన్ వి. రాఘవాచారి ప్రకటనలో తెలియచేసారు.

రామన్ స్మారకార్థం తపాలాబిళ్ల

న్యూఢిల్లీ, నవంబర్ 17

సువిఖ్యాత వైజ్ఞానిక శాస్త్రవేత్త సి. వి. డాక్టర్ సర్ సి. వి. రామన్ గౌరవార్థం అయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ నెల 21 వ తేదీ ఆదివారం నాడు తంతి, తపాలా శాఖ ప్రత్యేక తపాలా బిళ్ల జారీ చేస్తుంది. ఈ 20 పైసల ప్రత్యేక తపాలా బిళ్ళపై డాక్టర్ రామన్ వర్ణ చిత్రం ముద్రితమౌతుంది.

సక్రమమైన కంట్రోళ్ల పద్ధతి ద్వారా గుప్తధనం నిర్మూలన

డాక్టర్ ఎ. ఎమ్. ఖుస్రూ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17

తప్పనిసరి అనుకున్నవి మినహాయిగా వస్తువులపై కంట్రోళ్లను తొలగించడం ద్వారా గుప్తధనాన్ని నిర్మూలించవచ్చునని డాక్టర్ ఎ. ఎమ్. ఖుస్రూ అన్నారు.

డాక్టర్ ఖుస్రూ అర్థికాభివృద్ధి పరిశీలన సంస్థ డైరెక్టర్‌గా ఉన్నారు ఆంధ్రమహిళా సభ ఆధ్వర్యంలో "గుప్తధనం-ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం" అనే అంశంపై వసంగించారు. అయన పైవిధంగా పేర్కొన్నారు.

సమగ్ర పరిశీలన అనంతరం తప్పనిసరి అనుకున్నవి మినహా మిగతా కంట్రోళ్లను తొలగిస్తే బజారుధరకు కంట్రోల్ ధరకు వ్యత్యాసం సమసిపోతుందని అయన అన్నారు. గిరాకీకి సరిపడా సరఫరాలు ఉండని సమస్య కూడా అవసరం తొలగిపోతుంది.

కంట్రోళ్ల తొలగింపువల్ల ధరలు పెరుగుతాయని అయితే కొంతకాలం గడచినతరువాత ధరలు తగ్గిపోతాయని డాక్టర్ ఖుస్రూ అన్నారు.

